




## చంద్రబాబు రోడ్ షో పై సమీక్ష


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 31 ఆదివారం సంపుటి : 29 సంచిక : 67


# నేడు టిడిపి అధినేత చంద్రబాబు రోడ్ షో





- విజయవంతం చేసేందుకు ఎన్డీఏ పక్షాల కృషి
- సభను విజయవంతం చేయండి ...కందుల నారాయణరెడ్డి పిలుపు

అగ్ని న్యూస్, మార్కాపురం: టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు మార్కాపురం రానున్నారు. ప్రజాగలం యాత్రలో భాగంగా ఆయన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నుండి హెలికాప్టర్లో మార్కాపురం చేరుకోనున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు సాయిబాలాజీ స్కూలు నుండి ఆయన ప్రత్యేక వాహనంలో పాత బస్టాండ్ సెంటర్లో ని గడియార స్తంభం వద్ద కు చేరుకుంటారు. అక్కడ వాహనంపై నుంచే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ పక్షాల కూటమి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ, రాష్ట్రంలో ప్రస్తుత సైకో పాలన ఫలితాలను ప్రజలకు వివరించనున్నారు. చంద్రబాబు నాయుడు రోడ్ షోను విజయవంతం చేసేందుకు టిడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి, గ్రామాల నుండి టిడిపి అభిమానులు, కార్యకర్తలు చంద్రబాబు సభను విజయవంతం చేసేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. గడియార స్తంభం సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మార్కాపురం ప్రత్యేక జిల్లా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అంశాలపై ప్రజలకు హామీ ఇస్తారని కందుల తెలిపారు. గత ఐదు


6





## ఒంగోలు టీడీపీ ఎంపీ అభ్యర్థి మాగుంట



## దర్శి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డా.గొట్టిపాటి లక్ష్మి

అగ్ని న్యూస్, ఒంగోలు: ఒంగోలు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరు ను పార్టీ అధిష్టానం ప్రకటించింది. నిన్న మొన్నటి వరకు ఆయన తనయుడు రాఘవరెడ్డి పేరు ప్రకటించినప్పటికీ, డిల్లీ కేసు దృష్టిలో ఉంచుకుని, రాఘవరెడ్డి ని తొలగించి,ఆయన తండ్రి సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరు ను ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. అలాగే జిల్లాలోని దర్శి అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ని నియమిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం ప్రకటన విడుదల చేసింది.దర్శిసీటు విషయంలో నెలకొన్న సందిగ్ధత ఎట్టకేలకు తొలగిపోయింది. గొట్టిపాటి నరసయ్య కుటుంబం నుంచి వచ్చిన లక్ష్మిని, దర్శి ప్రజానీకం ఎంతవరకు ఆదరిస్తుందో వేచి చూడాలి.

# అక్రమార్కుల కబంధ హస్తాల్లో 6 ఎకరాల ప్రభుత్వ భూమి



- పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)
ప్రభుత్వ భూములను కొందరు అధికార పార్టీ నేతల అండదండలతో యదేచ్ఛగా ఆక్రమించుకొని లాభార్జన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ఆభూములను తమ సొంత భూములుగా అనుభవిస్తున్న వైనం మార్కాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలోనిపెద్దారవీడు మండలం ఓబులక్కపల్లి గ్రామ ఇలాఖాలో కనిపిస్తుంది. జాతీయ రహదారికి పక్కనే ఉండడం తో భూములకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. దీంతో ఓబులక్కపల్లి నుండి కుంట వరకు ఉండే ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండే భూములకు రెక్కలు వచ్చాయి. ప్రభుత్వ భూమి కావడంతో ఆ భూములపై కన్నేసి అధికార పార్టీకి సంబంధించిన నాయకులు కొందరు వాటిని ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం రుసుము కట్టకుండానే సంవత్సరాల తరబడి హోటళ్ళు, నర్సరీలు, రెస్టారెంట్లు, చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడక పోవడంతో అవి తమ స్వంత భూములుగా ఆక్రమణదారులు భావిస్తూ ఉండడం గమనించాల్సిన విషయం. ఓబులక్కపల్లి పరిధిలో ఉన్న సర్వే నెంబర్ 40/2,43/2 లు పోరంబోకు భూములు.. అలాగే సర్వే నెంబర్ 44 పశువుల మేత గుట్ట.. ఈ సర్వే నెంబర్ ల పరిధిలో ఉన్న దాదాపు6 ఎకరాల భూమిని అధికార పార్టీ నాయకులు ఆక్రమించి, అనుభవం లో ఉండడం గమనార్హం. స్థానికులు పలువురు ఈ భూ ఆక్రమణలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన ఏమాత్రం ప్రయోజనం లేదని జనం వాపోతున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఆదిమూలపు సురేష్ అండదండలతో సదరు భూ ఆక్రమణదారులు యదేచ్ఛగా రెచ్చిపోతున్నారంటూ స్థానికులు విమర్శిస్తున్నారు. సురేష్ పురపాలక శాఖ మంత్రి కావడంతో ఆయన అండదండలతో స్థానిక నాయకులు కొందరు కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తమ వ్యాపార సామ్రాజ్యాలకు వేదికగా మార్చుకున్నారని, పలువురు జనం ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రధాన రహదారుల ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములు కాపాడేందుకు నడుం బిగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

# ఊపందుకున్న చేరికలు

- కొత్త చేరికలతో టీడీపీ లో జోష్
- 200 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీ లో చేరిక

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం నియోజకవర్గంలో ఎన్నికలు దగ్గర పడుతుండటంతో చేరికల పర్వం ఊపందుకుంది. ఇటీవల కాలంలో వైకాపా నుంచి తెలుగు దేశం పార్టీ లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో టీడీపీ వర్గాల్లో కొత్త జోష్ నింపినట్లయింది. బలమైన ప్రత్యర్ధి ని ఎలాగైనా మట్టికరిపించాలనే సంకల్పంతో టీడీపీఅభ్యర్ధి కందుల నారాయణరెడ్డి కసరత్తు చేస్తున్నారు. తాజా చేరికలతో టీడీపీ శిబిరం కలకలలాడుతోంది. మార్కాపురం నియోజకవర్గ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్ధి కందుల నారాయణ రెడ్డి సమక్షంలో తూర్పువీధి లో తూర్పు వీధికి చెందిన 50 కుటుంబాలు, మార్కాపురం మండలం బోడపాడు గ్రామం నకు 50 కుటుంబాలు, మార్కాపురం పట్టణంలో దొడ్డావారి వీధికి చెందిన 100 కుటుంబాలు మొత్తం 200 కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో తూర్పు వీధి కి చెందిన గుంటక వెంకటేశ్వర రెడ్డి, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గాయం వెంకటనారాయణ రెడ్డి, బత్తుల శివారెడ్డి, గుంటకచెన్నారెడ్డి, ఏరువ రామిరెడ్డి, బద్దిగం సుబ్బారెడ్డి, సానికొమ్ము సత్యనారాయణ రెడ్డి,, దొడ్డ రంగనాయకులు, గుంటక పెద్ద అచ్చి రెడ్డి, బద్దిగం కాశిరెడ్డి, గుంటక కృష్ణారెడ్డి, గుంటక పుల్లారెడ్డి, చదలవాడ రామిరెడ్డి, జమ్ములదిన్నె మనోజ్ రెడ్డి, భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బొమ్మిరెడ్డి పుల్లారెడ్డి తదితర 50 కుటుంబాల వారు ఉన్నారు. బోడపాడు గ్రామం నుండి కనక శ్రీనివాసులు, గంగిరెడ్డి శేషిరెడ్డి, వెన్న వెంకట్రెడ్డి, ముక్కు మాల రామసుబ్బారెడ్డి, కందుల నాగేశ్వర్ రెడ్డి, కందుల నాగార్జున రెడ్డి, రూపనగుడి వెంకటరెడ్డి, గూడ రమణారెడ్డి, గంగిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆరేపల్లి వెంకటేశ్వర్లు, బొరిగొర్ల బాలరాజు , ఒంటేరు హరి నారాయణ, మురారి శ్రీనివాసులు, ఆవుల వెంకటేశ్వర్లు, ఉప్పలచిన రంగనాయకులు, బోరి గొర్ల శ్రీనివాసులు, ఆవుల అజయ్ కుమార్, లాజర్, ఆవుల లక్ష్మయ్య , రాజారావు కోటి తదితర 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. దొడ్డవారి వీధి నుండి దొడ్డ బ్రహ్మానంద రెడ్డి, దొడ్డ సత్యనారాయణ రెడ్డి, దొడ్డ రమణారెడ్డి, దొడ్డ జగన్మోహన్ రెడ్డి, దొడ్డ ప్రసాద్ రెడ్డి, దొడ్డ రమణారెడ్డి, దొడ్డ సుబ్బారెడ్డి, దొడ్డ సాయి కిషోర్ రెడ్డి, దొడ్డ పీరారెడ్డి, దొడ్డ హరి, దొడ్డ హర్షవర్ధన్ రెడ్డి, దొడ్డ దుర్గేశ్ రెడ్డి, దొడ్డ విజయ్ కుమార్, బొమ్మిరెడ్డి సత్యనారాయణరెడ్డి, గాండ్ల వెంకటేశ్వర్లు, వరికుంట్ల శ్రీనివాసులు, వెన్నం నాగార్జున, వెన్నం రమణయ్య, నాగారపు సురేష్, వంకేశ్వరం సాయి, దొంతు రెడ్డి అశోక్ రెడ్డి, దొడ్డ వెంకటేశ్వర్ రెడ్డి, దొడ్డ మణికంఠ రెడ్డి, దొడ్డ పవన్ కుమార్ రెడ్డి, దొడ్డ అశోక్ రెడ్డి, ఇరుగుల సత్యనారాయణ రెడ్డి, దొడ్డ సుభాష్ రెడ్డి తదితర 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. తూర్పు వీధి కి చెందిన కీలక నేతలు, దొడ్డా వారి వీధి కి చెందిన కీలక నేతలు తెలుగుదేశం లో చేరారు. పట్టణంలోని 15వ వార్డు నుంచి పలువురు ఇటీవలటీడీపీ లో చేరారు. తర్లుపాడు మండలం బుద్దపల్లి నుంచి, తుమ్మలచెరువు నుంచి వైకాపా వర్గాలు టీడీపీలో చేరాయి.





# లీడర్ కి ఉండాల్సిన 25 లక్షణాలు




1. లీడర్– గతాన్ని వదిలేయాలి.
2. లీడర్– నేర్చుకోవడం అపోద్దు
3. లీడర్– మనసులో ఉన్న విషయం బయటకు చెప్పాలి.
4. లీడర్– ఈగో వదిలేయాలి.
5. లీడర్– బాద్యత సక్రమంగా నిర్వర్తించాలి.
6. లీడర్– తప్పును కూడ శాంతంగా చెప్పాలి.
7. లీడర్– ఎవరైనా బాదలో ఉంటే ఓదార్పు ఇవ్వాలి.
8. లీడర్– బాదలో ఉన్నా వారికి బరోస ఇవ్వాలి.
9. లీడర్– అన్నీ సందర్భాలనీ స్వీకరించాలి.
10. లీడర్– ఎంత కఠిన నిర్ణయం ఆయన తీసుకునే దైర్యం ఉండాలి.
11. లీడర్ – మార్గ దర్శకుడు కావాలి.
12. లీడర్– ఎల్లప్పుడూ నవ్వుతూ ఉండాలి.
13. లీడర్– సమస్యలపై కాంప్రమైజ్ అవ్వకూడదు.
14. లీడర్– తన అనుచరుల కంటే ఒక అడుగు ముందు ఉండాలి.
15. లీడర్– తన అనుచరులకు ఎల్లప్పుడూ అభినందనలు తెలుపు తుండాలి
16. లీడర్– తను ఉన్న చోట్ల నాయకత్వ లక్షణాన్ని ప్రదర్శిస్తూ ఉండాలి.
17. లీడర్– సమాజం నుండి ఎల్లప్పుడూ నేర్చుకుంటూ, ఎల్లప్పుడూ ఎంతోకొంత ఇస్తూనే ఉండాలి.
18. లీడర్– అనుచరుల ఎదుగుదలను కోరుకునే వాడైఉండాలి.అడ్డుకోకూడదు.
19. లీడర్– తన స్వార్థం కోసం కాకుండా అనుచరుల కోసం అందరికోసం ఆలోచించాలి.....
20. లీడర్ కు ఆహంకారం ఉండకూడదు.
21. లీడర్ వివాధ రహితుడుగా ఉండాలి
22. లీడర్ బెదిరింపులకు దిగొద్దు
23. లీడర్ ప్రశ్నించే వారికి సమాధానం చెప్పగలగాలి
24. లీడర్ ఎప్పుడు నేర్చుకోవాలి ప్రతి సబ్జెక్టు తెలుసుకోవాలి.
25. లీడర్ మానవత్వం కలిగి వుండాలి.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

# టిడిపిలో చేరిన వైకాపా నాయకులు

## - కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన మాగుంట, గూడూరి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో పుల్లలచెరువు మండలం కు చెందిన పలువురు వైసిపి నాయకులు టీడీపీలో చేరారు.ఐటి వరం గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ మాగులూరి సుశీల కుమారి, వైసీపీ 6వ వార్డు మెంబర్ వేల్పుల మరియమ్మ, 104వ వైసీపీ బూత్ కన్వీనర్ మాకం యేగయ్య,కో కన్వీనర్ పాతాపంతుల పుల్లయ్య యాదవ్ తో పాటు మరో 20 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి.దీంతో పుల్లల చెరువు మండల వైసీపీకి భారీ షాక్ తగిలింది. పార్టీ లో చేరిన వారికి మాగుంట శ్రీనివాస రెడ్డి , ఎరిక్షన్ బాబు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు... టీడీపీతోనే తమ గ్రామ అభివృద్ధి సాధ్యమని, ఎరిక్షన్ బాబుని ఎమ్మెల్యేగా ,మాగుంట శ్రీనివాస రెడ్డిని ఎంపీ గా గెలిపించుకుంటామని పార్టీ లో చేరిన వారు తెలిపారు.



# సైకో ముఖ్యమంత్రితో జనం కకావికలం

## - సైకో పోవాలి.. సైకిల్ రావాలి కార్యక్రమం లో కందుల నారాయణరెడ్డి సతీమణి వసంతమ్మ



అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రితో జనం కకావికలం అవుతున్నారని, వచ్చే ఎన్నికల్లో సైకో పోవాలి ,, సైకిల్ రావాలి అనే నినాదం నిజం కావాలని, అప్పుడే జనం సంతోషంగా ఉంటారని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతమ్మ అభిప్రాయపడ్డారు. టిడిపి నాయకులతో కలిసి ఆమె మార్కాపురం మండలం లోని బోడపాడు గ్రామం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతమ్మ మాట్లాడుతూ ఇసుక, మద్యం మాఫియాలతో సామాన్య ప్రజల నడ్డి విరిచిన జగన్ మోహన్ రెడ్డి సైకోలా వ్యవహరిస్తూ, ప్రజల జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. ఇలాంటి ముఖ్యమంత్రితో ప్రజలు విసిగి వేసారి పోయారని, వచ్చే ఎన్నికల్లో సైకోను ఇంటికి పంపి సామాన్య ప్రజల ఆశల సౌదంగా ఉన్న సైకిల్ ప్రభుత్వాన్ని అధికారంలో తేవాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా సామాన్య ప్రజల ఆర్థిక అభివృద్ధి, స్వేచ్ఛ సాధ్యమవుతాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తన భర్త కందుల నారాయణరెడ్డిని, ఎంపీగా పోటీలో ఉన్న మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి రామాంజులరెడ్డి, మాజీ ఏయంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు,యూత్ అధ్యక్షుడు బొగ్గు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలుపు తోనే సామాన్యులకు స్వేచ్ఛ



అగ్ని న్యూస్, మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆపార్టీ నాయకులు, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి షడ్డకులు సురేష్ రెడ్డి కోరారు. ఆయన మండలంలోని బోడపాడు గ్రామంలో బొగ్గు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మిర్చి కూలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జనసేన, బీజేపీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టంచేశారు. టీడీపీ ప్రభుత్వం తోనే సామాన్యులకు స్వేచ్ఛ లభిస్తుంది అని అన్నారు. మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డిని, ఒంగోలు ఎంపిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని ఈ సందర్భంగా గ్రామ నాయకులకు, కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో బోడపాడు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సామాన్యుడు బ్రతకాలంటే

# జగన్ పోవాల్సిందే

- కందుల రోహిత్ రెడ్డి




అగ్ని న్యూస్,మార్కాపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ సర్కారు ను ఇంటికి పంపకపోతే సామాన్యుడి బ్రతుకు చిద్రం అవుతుంది అని క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి తనయుడు కందుల రోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. మార్కాపురం మండలం లోని రాయవరం గ్రామం లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి అరాచకాలను వివరిస్తూ సైకో ప్రభుత్వం పోవాలి సైకిల్ ప్రభుత్వం రావాలని 2024 సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. కార్యక్రమంలోమాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి , తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మార్కాపురం జిల్లా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం.. ఇవే నా లక్ష్యాలు

**అగ్ని ప్రతినిధితో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి**



అగ్ని ప్రతినిధి, మార్కాపురం: మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం, పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ప్రజల దాహార్తిని తీర్చడం.. ఇవే నా ముందున్న రెండు లక్ష్యాలు అని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆయన అగ్ని ప్రతినిధితో మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మార్కాపురం కేంద్రంగా జిల్లా ఇచ్చేందుకు ఏమాత్రం ఇష్టపడలేదన్నారు.పశ్చిమ ప్రకాశం ప్రజల మనోబిష్టాన్ని పట్టించుకోకుండా ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచారని ఆరోపించారు. ప్రకాశం జిల్లా వరప్రదాయని, రాయలసీమ జిల్లాలకు తాగునీరు అందించే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే మసిపూసి మారేడు కాయను చేసి ప్రజలను మభ్యపెట్టి, ప్రాజెక్టును పూర్తి చేసినట్లు షో చేశారని ఆరోపణలు చేశారు. పశ్చిమ ప్రకాశం ప్రజలు ఏమాత్రం తెలివి తక్కువ వారు కాదని, ఇలా ప్రతిసారి మోసం చేయడం జగన్మోహన్ రెడ్డికి సాధ్యం కాదని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపడం ఖాయమని జోష్యం చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయం సాధించడం తథ్యమని, చంద్రబాబు నేతృత్వంలోని టిడిపి అధికారంలోకి రాగానేమార్కాపురం జిల్లా ఏర్పాటు గురించి మొట్టమొదటి ప్రకటన ఉంటుందన్నారు. అలాగే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు నీరు ఇచ్చే బాధ్యత కూడాతీసుకుంటున్నట్టు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం  లాగ మోసం చేయడం, మాయమాటలు చెప్పడం, మాకు అలవాటు లేదని ఏం చెప్తామో అదే చేస్తాం.., ఏం చేస్తామో అదే చెప్తామంటూ ధీమా వ్యక్తం చేశారు. రైతులు,మహిళలు, మరోసారి జగన్ మాటలకు మోసపోవద్దని, అలాంటి దుర్మార్గపు పాలన మరోసారి వస్తే సామాన్య ప్రజలు జీవించలేరని స్పష్టం చేశారు. మార్కాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా సైకో పోవాలి సైకిల్ రావాలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపిన ఆయన,పలు గ్రామాల్లో ప్రజలు జగన్సర్కారు పై ఎంత అసహనంగా ఉన్నారో గమనించామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని చెప్పిన కందుల,మార్కాపురం నియోజకవర్గం నుంచి తనను గెలిపించి అభివృద్ధి,సేవ చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రచారంలో దూకుడు పెంచిన విఘ్నేష్ రెడ్డి

## తండ్రి విజయం కోసం తనయుడి ప్రచారం



అగ్ని న్యూస్, పొదిలి: టీడీపీ మార్కాపురం నియోజకవర్గ అభ్యర్థి కందుల నారాయణరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి ప్రచార పర్వంలో దూసుకుపోతున్నాడు. భవిష్యత్తుకు గ్యారెంటీ (సూపర్ సిక్స్ పథకాలు) కార్యక్రమంలో భాగంగా పొదిలి పట్టణం లోని పలు వార్డ్ లలో  ఇంటింటికి తిరుగుతూ యువతకు ఉపాధి అవకాశాలు, స్కూళ్లకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, ప్రతి ఏటా రైతుకు ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి స్త్రీకి నెలకు పదిహేను వందల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలను వివరించారు. కందుల నారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలి అని కార్యకర్తలకు ప్రేరణ ఇస్తున్నారు.

రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు.ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు.తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారు..దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం.. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణసౌకర్యం..ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటిసరఫరా..అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం.యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు..బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తాం..పూర్టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమంలను వివరించారు.

## నేడు టిడిపి అధినేత చంద్రబాబు రోడ్ షో

సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలన నుండి ప్రజలను రక్షించే ందుకు టిడిపి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత కచ్చితంగా ఉందని కందుల అభిప్రాయపడ్డారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వం అని, మార్కాపురం నుండి తనను గెలిపించి అభివృద్ధి కి అవకాశం ఇవ్వాలని, ప్రజలు ఆశీర్వ దించాలని కోరారు. అన్ని ప్రాంతాల నుండి చంద్రబాబు రోడ్ షో కు కా ర్యకర్తలు, అభిమానులు విచ్చేసి విజయవంతం చేయాలని ఈ సందర్భం గా ఆయన పిలుపునిచ్చారు.

## చంద్రబాబు రోడ్ షో పై సమీక్ష

అగ్ని న్యూస్, మార్కాపురం: నేడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మార్కాపురం రానున్న నేపథ్యంలో రోడ్ షో విజయవంతం చేసేందుకు ఎ ంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నాయకులతో సమీక్షించారు. శని వారం ఆయన టీడీపీ నేత కందుల రామిరెడ్డి ఇంట్లో కొద్ది సేపు చర్చిం చారు. చంద్రబాబు రోడ్ షో సాగే మార్గం,సభ ప్రదేశం వద్ద ఏర్పాట్ల పై ఆయన కందుల రామిరెడ్డి తో మాట్లాడారు. ఈ సమావేశంలో వెన్నా పోలి రెడ్డి, జవ్వాజి రామాంజులరెడ్డి, మాగుంట షడ్డకుడు సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అశోక్ రెడ్డిని మీ ఇంటిబిడ్డగా ఆశీర్వదించండి



ముత్తుముల సతీమణి పుష్పలీల

అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలో టీడీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి మ ుత్తుముల అశోక్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ వారి సతీమణి పుష్పలీల నల్లబండబజారు, 17వ వా ర్డులోని చిన్న మసీద్ రోడ్, ఇరిగేషన్ కాలువ లైన్, సెయింట్ పాల్స్ వీధుల్లో ఇంటింటికి తిరిగి రాబో యే ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీకు ఏ సమస్య వచ్చిన గిద్దలూరు పట్టణంలోనే ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఇంటి తలుపు లు ఎప్పుడూ తెరిచే ఉంటాయని గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటమే వారి లక్ష్యమని, మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గం నుండి అశోక్ రెడ్డి ని గెలిపిం చాలని, ఒంగోలు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస రెడ్డి ని సైకిల్ గుర్తు పై ఓటు వేసి గె లిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు షేక్ పెద్ద మస్తాన్, షేక్ పెద్ద బాషా , చింతలపూరి బాలరాజు, పిడతల రవితేజ, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బీజేపీ నాయకురాలు పిడతల సరస్వతీ, పట్టణ కౌన్సిలర్ పాలుగుళ్ల శ్రీదేవి,పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మాగుంట రాకతో టీడీపీ క్యాడర్లో నూతన ఉత్సాహం



అగ్ని న్యూస్,పెద్దారవీడు: ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి శనివారం ఎర్రగొండపాలెం లో కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెద్దారవీడు మండలం నుంచి ఓబులక్కపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దుగ్గెంపూడి కొండారెడ్డి, తన వర్గం 40 కుటుంబాలు పెద్దారవీడు మండలం తోక పల్లి గ్రామంలో ఉప్పలపాటి చిన్న శేషు, చిన్న ఏసు ఆధ్వర్యంలో

### - ఒక్కసారిగా కంగు తిన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

12 కుటుంబాలు వైకాపా ను వీడి టీడీపీ లో చేరారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు తెలుగు దేశం పార్టీ అభ్యర్థి మాగుంట శ్రీనివాస్ రెడ్డి ,ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గూడూరు ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరటంతో అటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కొంత టెన్షన్ వాతావరణం మొదలైంది. మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి త్వరలోనే మరికొంత మంది కూడా వైసీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గూడూరు ఎరిక్షన్ బాబు పెద్దారవీడుమండలం తోకపల్లి కుంట ఓబులక్కపల్లి గ్రామపంచాయ తీలలో బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాల కార్యక్రమంలోభాగంగా గడపగడపకు వెళుతూ తెలుగుదేశం పార్టీ అమలు చేసే సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల కు వివరించుకుంటూ రాబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలపార్టీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి గుమ్మ గంగరాజు, జెడ్డా రవి, నరాల వెంకటనారాయణ యాదవ్, దుగ్గెంపూడి మల్లారెడ్డి,ఎల్లయ్య, నక్క శ్రీను, నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)